
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 25 ఆగష్టు 2024 10 పేజీలు


## నిర్లక్ష్యానికి నిదర్శనం
# జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

- నత్తనడకన కొనసాగుతున్న రిజిస్ట్రేషన్లు
- పార్టిషన్ డీడ్‌కు నో అంటున్న అధికారులు
- ఆందోళనలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు




**సూర్య జగిత్యాల**

జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూముల క్రయ విక్రయాల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు కార్యాలయ సిబ్బంది చుక్కలు చూపిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో ఎక్కువ మండలాల పరిధి గల జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లేని పోని రూల్స్ సాకుగా చూపి డాక్యుమెంట్లను తిప్పి పంపుతుండటంతో నత్తనడకన రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయని వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అత్యవసర పరిస్థితుల్లో డాక్యుమెంట్ లో ఉన్న భూమి విస్తీర్ణంలో కొంత భాగం విక్రయించుకుందామంటే అధికారులు ససేమిరా అంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, ధర్మపురి, సారంగాపూర్, బుగ్గారం, రాయికల్,వెల్గటూరు, ఎండపెల్లి, బీర్పూర్ మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లోని గ్రామాల పరిధిలో ఇండ్ల స్థలా లు, ఇండ్లు క్రయ విక్రయాలు, మ్యారేజీ సర్టిఫికెట్లు జారీ చేయడం, స్టాంపుల విక్రయం, మార్కెట్ వ్యాల్యూ నిర్ధారణ, ఆస్తి తనఖా వంటివి కొనసాగుతుంటాయి. అయితే ఇటీవల బది లీపై వచ్చిన ఆఫీసర్ తరచూ సెలవులు పెట్టడం, ఇంచార్జ్‌గా ఉన్న ఆఫీసర్ రిజిస్ట్రేషన్‌ల పట్ల అంటి అంటన్నట్లు వ్యవహరించడంతో (మిగతా 2లో)

# నేర నియంత్రణ లక్ష్యంగా పనిచేయాలి

- డయల్ 100 కి తక్షణమే స్పందించాలి
- సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- పెగడపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ




**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పోలీసు సిబ్బంది నేర నియంత్రణ, నేరాల చేదన లక్ష్యంగా పనిచేసే సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని పెగడపల్లి పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి (మిగతా 2లో)



# ఉపాధి హామీ నిధుల చెల్లింపుల్లో సర్కారు నిర్లక్ష్యం..!

- ఏడాది నుండి నిలిచిన బిల్లులు..
- గంభీరావుపేటలో దాదాపు రూ.50 లక్షలు పెండింగ్..
- అధికారుల చుట్టూ తిరుగుతున్న కరుణించని ప్రభుత్వం..

**సూర్య గంభీరావుపేట**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గంభీరావుపేట మండలంలో నిర్వహించిన పనులకు బిల్లు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. దీనిపై ఆయా పనులు నిర్వహించిన కాంట్రాక్టర్లు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులు చెల్లించడంలో ఏళ్ల తరబడి జాప్యం జరగడంతో (మిగతా 2లో)

# అసంతృప్తిలో ఆర్టీసీ ఉద్యోగులు

- కొందరికే పెద్దపీట వేయడంపై ఆగ్రహం
- బకాయల చెల్లింపుల నిర్లక్ష్యంపై మండిపాటు

**సూర్య, హుజురాబాద్**

చేసిన శ్రమకు గుర్తింపు లేక, ఇస్తామన్న బకాయిల డబ్బులు ఆర్టీసీ యాజమాన్యం కార్మికులకు ఇవ్వక, కొంతమంది కార్మికులకు యాజమాన్యం పెద్దపీట వేయడం, మిగతా కార్మికులను మరొక రకంగా చూస్తుండడంతో యాజమాన్యంపై ఆర్టీసీ కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తమ విధుల నిర్వహణలో సక్రమంగా నిర్వహిస్తూ, సామాజిక బాధ్యతగా తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర ఆర్టీసీ ఉద్యోగులు చేపట్టారు. రాష్ట్రంలో ఆర్టీసీలో సుమారు 42 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఆర్టీసీ వ్యవస్థ సక్రమంగా నడవాలంటే అంతర్గతంగా నాలుగు (మిగతా 2లో)



సూర్య
సూర్య దినపత్రికకు
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కొండపల్లి సత్యనారాయణ
శ్రీనగర్ కాలనీ.. కరీంనగర్.సెల్.9550623132

# అసంతృప్తిలో ఆర్టీసీ ఉద్యోగులు

**(మొదటి పేజి తరువాయి)**

విభాగాలు ఉన్నాయి.మొదటి విభాగం అడ్మినిస్ట్రేషన్ రెండవ విభాగం ఎర్నింగ్ డిపార్ట్మెంట్, మూడవది మెకానికల్ రింగ్ నాలుగవది సెక్యూరిటీ. ఎర్నింగ్ వింగ్లో డ్రైవర్లు కండక్టర్లు వస్తుండగా మెకానికల్ వింగులో గ్యారేజీ మెకానికులు వస్తారు. సామాజిక బాధ్యతలను నిర్వహిస్తూ విధులను సక్రమంగా చేసే ఆర్టీసీ ఉద్యోగులకు 2013లో పిఆర్సి ఇచ్చారు. కాగా పిఆర్సి ద్వారా ప్రభుత్వం కార్మికులకు ఇచ్చే ఏరియర్స్ డబ్బులను అప్పటి ప్రభుత్వం రెండు విభాగాలుగా విభజించింది. ఏరియర్స్ లో సగం డబ్బులను 2013 నుండి మూడు విడతల్లో కార్మికులకు అందించారు. మిగతా సగం డబ్బులను " ఆర్పీఎస్ బాండ్ " రూపం లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ డబ్బులను ఐదు సంవత్సరాల తర్వాత ఇస్తామని హామీ ఇచ్చింది . అందులో భాగంగా 2018 లో కార్మికులకు ఆ డబ్బులను యాజమాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. 11 సంవత్సరాలుగా ఆర్పీఎస్ బాండ్ డబ్బుల కోసం కార్మికులు కండ్లు కాయలు కార్చేలా ఎదురుచూస్తున్నారు. ఆర్టీసీ యాజమాన్యం తప్పకుండా సుమారు 42 వేల కార్మికుల్లో కేవలం డ్రైవర్లకు మాత్రమే పెద్దపీట వేస్తూ మిగతా కార్మికులను పట్టించుకోకపోవడం పట్ల మిగతా కార్మికులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆర్ పి ఎస్ బాండ్లు కార్మికులకు ఇచ్చే విషయంలో యాజమాన్యం కేవలం డ్రైవర్లకు మాత్రమే డబ్బుల అందించింది. కండక్టర్లకు, మెకానికులకు, ఇతరులకు మొండి చేయి చూపింది. యాజమాన్యం కనుక కార్మికులకు ఆర్పిఎస్ బాండ్ల డబ్బులు అందజేస్తే ఒక్కొక్క కార్మికుడికి 50 నుండి 60 వేల పైన ఏరియర్స్ లభిస్తాయి. మొత్తం 42 వేల కార్మికులలో డ్రైవర్లు కేవలం 15 వేల నుండి 18 వేల మధ్య ఉంటారు. మిగతా కార్మికులు 24,000 మంది కార్మికులను యాజమాన్యం పట్టించుకోకపోవడం వారికి వచ్చే డబ్బుల చెల్లింపుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో కార్మికులు యాజమాన్యంపై రగిలిపోతున్నారు. తమ వెనుక ఉన్న 100 మందిని డ్రైవర్లు కాపాడుతారని యాజమాన్యం ఎప్పుడు అంటారు కానీ మెకానిక్, సెక్యూరిటీ, కండక్టర్లు కూడా లేకపోతే ఆర్టీసీకి మనుగడ ఉంటుందా అని వారు యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం 97 డిపోలు ఉండగా అందులో పని చేసే మిగతా కార్మికులు కష్టపడి పని చేస్తూ అనుకున్న ఓ.ఆర్.(ఆక్యుపెన్సి రేషియో) ను సాధిస్తున్నప్పటికీ కేవలం డ్రైవర్లకు ఇచ్చిన విలువ తమకు ఎందుకు ఇవ్వడం లేదని వారు రగిలిపోతున్నారు. ఈ అంశంపై వారంతా ఒక జేఏసీ లాగా ఏర్పడి " మెరుపు సమ్మె " కు పిలుపునివ్వాలని ఆలోచన చేస్తున్నట్లుగా తెలుస్తుంది. ఇటీవల రాఖీ పండుగ సందర్భంగా ఆర్టీసీ ఆక్యుపెన్సి రేషియోను సాధించడంలో పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు ఉద్యోగులు కార్మికులు కలిసి సమన్వయంతో పని చేస్తేనే ఈ ఘనత సాధించగలిగినట్లు వారు పేర్కొంటునాన్రు. యాజమాన్యం ఇస్తున్న టార్గెట్లు అందరూ కలిసి పూర్తి చేస్తున్నప్పటికీ తమకు వచ్చి ఆర్థిక ప్రయోజనాల విషయంలో మాత్రం యాజమాన్యం చిన్నచూపు చూడడాన్ని వారు తట్టుకోవడం లేదు. ఇప్పటికైనా కార్మికుల అసంతృప్తిని యాజమాన్యం గుర్తించి కార్మికులకు వచ్చే ఆర్పిఎస్ బాండ్ల బకాయల డబ్బుల చెల్లింపులలో అందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధి హామీ నిధుల చెల్లింపుల్లో సర్కారు నిర్లక్ష్యం..!

**(మొదటి పేజి తరువాయి)**

తిరుగుతున్న బిల్లులు రావడం లేదు. ఒక గంభీరావుపేట మండలం లోని దాదాపు రూ.50 లక్షలు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. భవనాలు ట్యాంకర్ మెటీరియల్ ఇంకుడు గుంతలు నర్సరీకి మట్టి తరలింపు గొర్రెల గేదెల షెడ్ల నిర్మాణం కొరకు డబ్బులు చెల్లించాల్సి ఉంది. మండల వ్యాప్తంగా 20 గేదెల షెడ్ల నిర్మాణం, 2 గొర్రెల షెడ్ల నిర్మాణం చేసి ఏడాది గడుస్తున్నా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రాలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేవలం షెడ్ల నిర్మాణం కొరకు 14 లక్షల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి.షెడ్లు నిర్మించుకున్న రైతులు కార్యాలయ చుట్టూ తిరుగుతున్నారు. ఏడాది నుండి బిల్లులు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. డబ్బులు లేకున్నా ముందస్తుగా అప్పు తెచ్చి షెడ్డు నిర్మిస్తే ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రాలేదని వడ్డీ పెరగడంతో పాటు ప్రభుత్వం నుంచి బిల్లు విడుదల కాక అప్పు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

### -బిల్లులు చెల్లింపుల్లో జాప్యం..



మాది నర్మాల గ్రామం నేను ఉపాధి హామీలో భాగంగా గేదెల షెడ్డు ఏడాది క్రితం నిర్మించాను. ఏడాది నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్న ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రాలేదు. వస్తాయని చెప్పడమే తప్ప రావడం లేదు. నాలాగా మండలంలో దాదాపు 20 మంది అప్పు చేసి షెడ్యూలు నిర్మించుకున్నారు. ప్రభుత్వం స్పందించి తొందరగా నిధులువిడుదల చేయాలి.

**-రాజబోయిన ఆంజనేయులు, రైతు, నర్మాల**

---

### - తొందరలోనే నిధులు మంజూరు.



మండలంలో బిల్లులు చెల్లింపుల్లో జాప్యం జరిగిన మాట వాస్తవమే. పెండింగ్ బిల్లుల విషయం ఉన్నతాధికారులకు నివేదించాం. నిధుల లేమి కారణంగా వారి ఖాతాలో జమ కాలేదు. ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. నిధులు విడుదల కాగానే వారి ఖాతాలో జమ అవుతాయి.

**-అరుణ,ఏపివో, గంభీరావుపేట**

## జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో

# ఎల్ఈడి ట్యూబ్ లైట్ లు, వర్మీ కంపోస్ట్ తయారీపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ పట్టణంలోనీ వాణి నికేతన్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సిహెచ్ జనార్దన్ రావు అధ్యక్షతన ఎల్ఈడి ట్యూబ్ లైట్ లు, వర్మీ కంపోస్ట్ తయారీపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పర్యావరణ అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ G.O.I న్యూ ఢిల్లీ, రాష్ట్ర గ్రీన్ కోర్ వారి ఆదేశానుసారం 50 పాఠశాల నుండి పాఠశాలకు మూడు మంది విద్యార్థులతో మొత్తం 150 మంది విద్యార్థులకు (8మరియు 9వ తరగతి) ఒకరోజు ఎల్ఈడి తయారీ వర్క్ షాప్ పాల్గొన్నారు. ఇక్కడ విద్యార్థులు తమ సొంత ఎల్ఈడి ట్యూబ్ లైట్ లను సిద్ధం చేసి ఇంటికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు మాట్లాడుతూ NGC కార్య క్రమంలో భాగంగా నిర్వహిస్తున్నటువంటి హ్యాండ్సన్ ప్రాక్టీస్, చేయడం ద్వారా నేర్చుకోవడం అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులతో ప్రత్యక్షంగా వారితో ఎల్ఈడి లైట్లు తయారు చేయించడం బయో కంపోస్ట్ ఏ విధంగా తయారు చేయడం అనేది చాలా చక్కగా నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఇది విద్యార్థులారా మీరు నేర్చుకొని మీరు మీ మీ పాఠశాలకు వెళ్లి ఇతర విద్యా ర్థులకు నేర్పించి రాబోయే కాలంలో శక్తి వనరులను పొదుపుగా వాడి సహ జ వనరులను కాపాడుకోవాల్సినటువంటి బాధ్యత మీపై ఉన్నది అని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణ అనేది మన ప్రథమ కర్తవ్యం అని దీనిలో అందరు భాగస్వామిలై ఈ ప్రకృతిని కాపాడుకోవాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమం నిర్వాహకులు జిల్లా సైన్స్ ఆఫీసర్ చాడా జైపాల్ రెడ్డి, అకాడ మిక్ మానిటర్ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, రాష్ట్ర NGC కోఆర్డినేటర్ బి. విద్యాసాగర్, వాణి నికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్, లక్ష్మారెడ్డి, TBSFరాష్ట్ర బాధ్యులు ఆంజనేయులు,FPST కోఆర్డినేటర్, బి. ఓదెల్ కుమార్, రిసోర్స్ పర్సన్స్, భుజన్ చందర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## నిర్లక్ష్యానికి నిదర్శనం జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

**(మొదటి పేజి తరువాయి)**

వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నెలలో వందల సంఖ్యలో రిజిస్ట్రేషన్లు అయ్యే జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రస్తుతం కనీసం పది కూడా రిజిస్ట్రేషన్లు సాగడం లేదని వినియోగదారుల నుంచి ఆరోపణ వినవస్తున్నాయి. తద్వారా ప్రభుత్వానికి కూడా ఇక్కడి నుండి ఆదాయం గణనీయంగా తగ్గిపోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు బావిస్తున్నారు. ఎలాంటి వివాదాలు లేని భూములు రిజిస్ట్రేషన్ చేయడానికి కూడా సిబ్బంది ప్రజలను "ఇబ్బందు"లకు గురి చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ లు సక్రమంగా, వేగవంతంగా కొనసాగేలా చుడాలని ప్రజలు కోరుతున్నారు.

## నేర నియంత్రణ లక్ష్యంగా పనిచేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు పెరిగిపోయాయి వాటిపైన ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గంజాయి నివారణ పై ప్రత్యేక దృష్టి సారించి సరఫరా, వినియోగంపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు.ఎస్పీ వెంట మల్యాల సీఐ రవి, ఎస్ఐ రవికిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

### కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో

## కృష్ణుడి జన్మాష్టమి ముందస్తు వేడుకలు

**సూర్య సైదాపూర్**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తుగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనగొని తిరుపతి గౌడ్ మాట్లాడుతూ హిందూ ఇతిహాసాలలో శ్రీ మహావిష్ణువు ఎనిమిదో అవతారం శ్రీకృష్ణుడి జన్మదినం. కృష్ణ జన్మాష్టమిని కృష్ణాష్టమి, గోకులా ష్టమి, అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారని శ్రీ కృష్ణుడు దేవకీ వసు దేవులకు శ్రావణ మాసం కృష్ణ పక్షం, అష్టమి తిథిన చెరసాలలో జన్మించా దన్నారు.చాంద్రమానం ప్రకారం శ్రావణ బహుళ అష్టమి తిథి ఇదే రోజు రోహిణీ నక్షత్రం కొద్ది సేపు చంద్రాయుక్తమై ఉంటుందని పాఠశాలల్లో గోకులాష్టమి వేడుకలు ముందస్తుగా శనివారం నిర్వహించుకుంటున్నామని కృష్ణాష్టమి రోజున భక్తులు ఉపవాసం ఉండి శ్రీకృష్ణుడిని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పండ్లు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడను నైవేద్యంగా సమర్పిస్తారు. ఊయల కట్టి అందులో శ్రీకృష్ణుని విగ్రహాన్ని పడుకోబెట్టి రకరకాల పాటలు, కీర్తనలు ఆలపిస్తారనీ పురవీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి వాటిని కొట్టేందుకు పోటీపడుతారని అందుకే ఈ పండుగను 'ఉట్ల పండుగ', 'ఉట్ల తిరునాళ్లు' అని కూడా పిలుస్తారన్నారు భక్తి శ్రద్ధలతో శ్రీ కృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెబుతున్నదన్నారు. దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో శ్రీ కృష్ణుడు మానవాళికి దిశానిర్దేశం చేశాడన్నారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుడు నేటి కలియుగానికీ ఆదర్శ మూర్తిగా నిలుస్తున్నాడు. అందుకే ఆయనను అందరూ ఇష్టదైవంగా కొలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రమదానం చేసిన కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ టౌన్**



రానున్న వినాయకుల నవరాత్రు లోత్సవాల సందర్భంగా గణపతి మంటపాలలో కొలువు కానున్న వినాయక ప్రతిమలు ట్రాక్టర్లలో వ్యాన్లలో తీసుకురావడానికి, నిమజ్జనం రోజు అట్టహాసంగా అలంకరణలతో ప్రజల ఊరేగింపులతో జరిగే శోభాయాత్ర లో ఎలాంటి రవాణా ఇబ్బందులు కలగకుండా స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో ఒక లోడ్ ఇసుక కంకర తెప్పించి ముందుకు వచ్చిన దాతల ద్వారా సిమెంట్ బ్యాగులు తీసుకొని డివిజన్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులతో, మూడవ డివిజన్ పారిశుధ్య శుద్ధ కార్మికులతో కలిసి శ్రమదానం చేసి గుంతలను పూడ్చి ప్యాచ్ వర్క్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ తో పాటు పెండ్యాల మహేష్ ,ధర్పల్లి క్రాంతి,మారుమూల్ల సాంబయ్య, బండారి అనిల్,జమాన్ భాస్కర్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# యోగాతో సార్వత్రిక శక్తి, ఆధ్యాత్మిక జ్ఞానం

## - జాతీయ పోటీలకు వేదికగా కరీంనగర్ ఛాంపియన్లుగా తిరిగి రావాలి
## - కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




మన పూర్వీకులు అందించిన వారసత్వ సంపద అయిన యోగాతో కేవలం ఆధ్యాత్మిక జ్ఞానమే కాకుండా సార్వత్రిక శక్తి అలవర్చుకునే అవకాశం ఉందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి యోగాసనా పోటీల ప్రారంభ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. వయసుకు అనుగుణంగా ఇష్టమైన క్రీడల్లో పాల్గొనడం,యోగా చేయడం తప్పనిసరి అన్నారు. 30 ఏళ్ళ వయసు వచ్చేవరకు జీవితంలో ఏమి చేయలేదో, ఏమి చేయాలో యోగా చెబుతుందన్నారు. పాఠశాలలు, ఇళ్లలో పిల్లలు కేవలం ధ్యానానికే పరిమితం కాకుడదని, యోగాతో అనంత ప్రతిభ సొంతం చేసుకోవాలన్నారు. కారాగారంలో ఉండే ఖైదీలలో సైతం యోగాతో మానసిక పరివర్తన కలుగుతుందని చెప్పారు. కేవలం క్రీడలనే సహ పాఠ్యాంశాలని ప్రధానంగా ఏర్పడిన కరీంనగర్ ప్రాంతీయ పాఠశాలలో 2006 నుండి ఇప్పటివరకు ఒక్క విద్యార్థి ఫెయిల్ కాలేదన్నారు. యోగ ఒక కరికులంగా భావించాలన్నారు.చిన్నారులు ప్రదర్శించిన యోగ ఆసనాలు చూస్తే ఆనందం, గర్వంగా ఉందన్నారు. వీరిలో ఎముకలు , కండరాలు ఉన్నాయా , రబ్బర్ బాండ్ లా సాగుతూ చేసిన యోగాసనాలు చిన్నారుల ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో సైతం మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. భవిష్యత్తులో జాతీయస్థాయి యోగా పోటీల వేదికగా కరీంనగర్ నిలవాలన్నారు. జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుండి కరీంనగర్ జిల్లా ఛాంపియన్ గా నిలిచిన గొప్ప చరిత్ర ఉందన్నారు. ఆస్ఫూర్తిని 20 ఏళ్లుగా క్రీడాకారులు కొనసాగించేలా విశేషంగా కృషి చేస్తున్న ఘనత అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిద్ధారెడ్డిది అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి ఎక్కువ మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైతే జాతీయ స్థాయి పోటీలను కరీంనగర్లో నిర్వహించుకుందామని తెలిపారు. అనంతరం జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి, తెలంగాణ జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. జనార్దన్ రెడ్డి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. రమేష్ రెడ్డి, డి ఈ ఓ కార్యాలయం సూపర్డెంట్ ఎం నరసింహస్వామి జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శి వేణుగోపాల్, యోగా కోచ్ లు సంపత్ కుమార్ కిష్టయ్య రామకృష్ణ మల్లేశ్వరి అశోక్ కోటేశ్వరరావు ప్రవీణ స్వరూప చారి వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్ నర్సయ్య పి శ్రీనివాస్ సత్యానంద్ సూర్య ప్రకాష్ స్నేహలత హరి ప్రసాద్ సహ క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఇంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు ఆహుతుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ పోటీలను ఇలా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు.




## మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్‌పా య్‌ని కాంగ్రెస్ నాయకులు గంగుల దిలీప్ కుమార్ మర్యాద పూర్వ కంగా కలిసి శుభాకాం క్షలు తెలియడం జరిగింది. కరీంనగర్ నగరపాలకసంస్థ పరిధిలో గల వివిధ సమస్యలపై వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది.వీరిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 31వ డివిజన్ ప్రెసిడెంట్ వంగల విద్యాసాగర్ ఉన్నారు.

## కోరా జాన్సన్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలో భాగంగా చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంబించారు. విద్యార్థులు రాధాకృష్ణ, గోపిక వేషధారణలో చూపరులను ఎంతో ఆకట్టు కున్నారు. తధుపరి చైర్మన్, డైరెక్టర్లు, పలువురు చిన్నారులతో కలిసి ఉట్టి కొట్టించారు. ఇలాంటి వేడుకలలో కోరా జాన్సన్ ఎపుడు ముందుం టుందని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియ చేశారు.

## సావిత్రి బాయి పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**సూర్య తిమ్మాపూర్**



ఇటీవలే ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధు నిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయు రాలుగా,స్త్రీల విద్యా భివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారి ణిగా,స్త్రీ పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్య సించడం సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలి అందరూ సమానంగా బ్రతకాలి అని అనుని త్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావి త్రిబాయి పూలేని అలా ంటి మహోనియురాలు విగ్రహం పట్ల అమాను షం గా ప్రవర్తించి ధ్వంసం చేసిన దుండగులను కఠిన చర్యలు తీసుకోవాల ని మరి రానున్న రోజుల్లో మహనీయుల విగ్రహాల పట్ల ఇలాంటి సంఘటన లకు కారణమైనటువంటి వారిని కఠినంగా శిక్షిస్తే ఇలాంటి తప్పు చేయ కుండా ఉండగలుగుతారని అన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా ముంధస్తు కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కృష్ణజన్మాష్టమి హిందు ఇతిహాసాలలో శ్రీమహావిష్ణు ఎనిమదవ అవతారం శ్రీకృష్ణుని జన్మదినమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ముందస్తుగా ఆనందోత్సవాల మధ్య ప్రాంగణంలో నిర్వహించినటువంటి ముందస్తు శ్రీకృష్ణాష్టమి ఉత్సవు ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకృష్ణుని విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి దేదిప్యమానంగా వేడుకలను ప్రారంభించారు. సుమారు 200 మంది విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల వేషాధారణలతో విచ్చేసి పండుగ వాతవర్ణాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి జైశ్రీకృష్ణ జైశ్రీకృష్ణ, హరేకృష్ణ హరేకృష్ణ, మధురాదిపతే కృష్ణ తదితర నృత్య ప్రదర్శనలు చాలా ఆకట్టుకున్నాయి, ప్రత్యేకంగా విద్యా ర్థులు ప్రదర్శించినటువంటి శ్రీకృష్ణుని జన్మ వృతాంతం విరణ నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంచార్జి బాధ్యతలు అప్పగించకుండా అమెరికాకు వెళ్లిన మేయర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టరుకు ఫిర్యాదు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ గా ఉన్న యాదగిరి సునీల్రావు తన వ్యక్తిగత పనులపైఅమెరికా పర్యటనకు వెళ్లారు. మున్సిపల్ నిబంధనల మేరకు మేయర్ విదేశాలకు వెళ్లాల్సి వస్తే ఖచ్చితంగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదా మేయర్ లేని సమయంలో ఇంచార్జి బాధ్యతలు అప్పగించడం ఆనవాయితీ. కానీ మేయర్ సునీల్రావు ప్రభుత్వ అనుమతితీసుకోకుండా, ఎవరకి ఇంచార్జి బాధ్యతలు అప్పగించకుండా పాలనను గాలికి వదిలేసి విదేశాలకు వెళ్లిన మేయర్ పై చర్యలు తీసుకోవాలని 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత-చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. మేయర్గా రూ.65 వేలు గౌరవ వేతనం పొందుతున్నప్పుడు ప్రజలకు జవాబుదారీగాఉండాల్సింది పోయి... సీజనల్ వ్యాధులు, డెంగీ, నీటి సమస్య, పారిశుధ్య సమస్యలతో పాటుఅభివృద్ధి పనులు జరగక ప్రజలు సతమతమవుతున్న సమయంలో ప్రజలను, పాలనను విస్మరిస్తున్నారు.మాకు అందిన సమాచారం మేరకు నెల రోజుల పాటు విదేశాలకు వెలుతున్నట్లు తెలిసింది. ఇన్నిరోజుల పాటు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ పర్యటనకు వెళ్లడం నిబంధనలకువిరుద్ధం. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తన ఇష్టానుసారంగా విదేశాలకు వెళ్లిన మేయర్పైచర్యలు చేపట్టి వెంటనే పదవి నుండి సస్పెండ్ చేయాలని కోరుతున్నాము. మున్సిపల్ పాలననుగాడిలో పెట్టేందుకు తమరు స్పెషలాఫీసర్గా బాధ్యతలు చేపట్టాలని కరీంనగర్ పట్టణ ప్రజల తరపున మనవి చేస్తున్నామనీ తెలిపారు.


## ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా శ్రీ సయ్యద్‌సర్వర్ తండ్రి కీ.శే.సయ్యద్‌అహ్మద్ గ్రామము లద్నాపూర్ మండలం రామగిరి జిల్లా పెద్దపల్లి గారికి హుజురాబాద్ పట్టణం ప్రతాపవాడలో గల సొంత ఇంటిని (ఇంటి నెంబర్ 4-16, 165.58 చ.గజాలు/138.43 చ.మీటర్లు, ఇంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం.3007/2023) విక్రయించుచున్నారు.ఇట్టి ఇంటిని నా క్లయింట్ అనగా శ్రీ వకుళా భరణం వేణు గోపాల్ తండ్రినంబాద్రి గ్రామము హుజురా బాద్ గారు కొనుగోలు చేయుచున్నారు.ఈ ఇంటిక్రయవిక్రయంపై ఎవరికైనా అభ్యంత రాలుఉన్నచో ఐదు (5) రోజుల లోగా లిఖిత పూర్వకంగా తగిన ఆధారాలతో వ్యక్తి గతంగా కానీ, ఫోన్ ద్వారా గాని తెలియ జేయగలరు. లేనియెడల ఐదు రోజుల తర్వాత వచ్చిన అభ్యంతరాలు చెల్లనేరవు. ఐదు రోజుల తర్వా త నా క్లయింటుకు రిజిస్ట్రేషన్ చేయబడును.

**వి.వెంకటేశ్వర్లు**, M.A., LL.B.
అడ్వకేట్,
ఇంటి నెం. 12-382, వరంగల్ రోడ్,
హుజురాబాద్, జి.కరీంనగర్.
సెల్ : 9391712067,9441891233.
తేది.25-08-2024.

## NOTICE

This is to inform the public that Mr. Syed Sarwar, S/o. Late Syed Ahmed, resident of Ladnapur Village Ramagiri Mandal, Peddapalli Dist, is Selling his own House Located at Prathapa wada,Huzurabad (House No.4-16, 165.58sq.yards/138.43sq. meters, House Reg.Doc. No. 3007/2023). My client Mr.Vakulabharanam Venugo pal, S/o. LateNambadri, resident of Huzurabadtown, is willing to purchase this house.Any objections regarding the sale ofthis house residential plot should bemade within five (5) days of this noticewith sufficient evidence. either inpersonor by phone. Objec tions or Complaints|made after the due date will not beconsidered. After five days this house/residential plot will be registered to my client.

**V.VENKATESHWARLU,M.A.,LL.B.**
**Advocate,**
H.No.12-382,Warangal Road,
Huzurabad,Dist.Karimnagar.
Cell 9391712067,9441891233.
Dated:25-08-2024.



## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చిన హైడ్రా చట్టం కోరుట్లలో అమలు పర్చాలి

### - ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

**సూర్య -కోరుట్ల**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన హైడ్రా ( హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మాన టిరింగ్ అండ్ ప్రొటెక్షన్) ద్వారా స్పెష ల్ ఫోకస్ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ చట్టాన్ని రాష్ట్ర వ్యాప్తంగా, కోరుట్లలో అమలు చేయాలని తెలం గాణ ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరారు. శనివారం కోరుట్లలోని సి ప్రభాకర్ గ్రంథాల యంలో అధ్యక్షులు చెన్న విశ్వనాథంతో కలిసి పేట భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ పట్టణంలోని తాళ్ల చెరువు, మద్దెలచెరువు ఎఫ్ టి ఎల్ భూములు, కంచెరకుంట, పితిరికుంట, కుమ్మరి కుంట,లస్మాగౌడ్ కుంట, వాగు పరివా హక ప్రాంతం బఫార్ జోన్, రోడ్లు, చెరువుల



కాల్వలు, దేవాలయ, వక్ బోర్డ్ భూములు అన్యాక్రాంతం అవుతు కబ్జాదారుల కబంధ హస్తల్లో ఆక్రమ నిర్మాణాలు జరుగుతున్నయని ఆరోపించారు. రేపటి తరానికి నేచర్ అందించిన చెరువులను, కుంటలను కాపాడలని పేరుకు పెద్దమనుషుల్లా వుంటు ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడం సరికాదని ఇకనైనా స్వచ్ఛం దగా ప్రభుత్వ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి అందించాలని కబ్జాదారులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి మంచి నిర్ణయంతో తెచ్చిన హైడ్రా చట్టం కోరుట్లలో కూడా అమలు చేయాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని , ప్రజాప్రతినిధులును పేట భాస్కర్ కోరారు. ఈ సమావేశంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు చెన్న విశ్వనాథం, గంగపుత్ర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్యాల రాజేందర్,కార్మిక నేత సుతారి రాములు, కవి రాస భూమయ్య, జేపీసీ, అంబేద్కర్ సంఘాల నాయకులు శనిగారపు రాజేష్, జాగర్ల రాజయ్య, ఎస్ రాజయ్య, బింగి లక్ష్మీ కాంతం, అందె వంశీ, సామల్ల రాజేశం, ఎనుగందుల రాజనర్సయ్య, మరిపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్‌లు చేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని పావని కంటి ఆసుపత్రిలో ఆపి,రోటరీ క్లబ్ జగి త్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 10 మందికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శనివారం ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. రోగులకు ఉచిత మందులు,కంటి అద్దాలు అందజేసారు. ప్రపం చంలో ఎక్కువ మంది అందులు, చూపు సమస్య ఉన్న వాళ్ళు మన దేశం లో అధికంగా ఉన్నారని అన్నారు,కన్ను చాలా సున్నితమైనది అని,జాగ్రత్తగా వైద్యులు సూచించిన విధంగా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డా.విజయ్, ఆసుపత్రి సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలకు వచ్చిన హైకోర్టు జడ్జి తుకారాంజిని జిల్లా కలెక్టర్ బి సత్యప్ర సాద్ మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. శనివారం జగిత్యాల లోని మెడికల్ కాలేజ్ గెస్ట్ హౌస్‌లో జడ్జిని కలిసిన జిల్లా కలెక్టర్ ఆయనకు పూల మొక్కను అందించారు.

## వ్యవసాయ విస్తరణ అధికారికి ఘన సన్మానం

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని గుడిసెల పేటగ్రామానికి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా మంగళవారం బలిజ పెల్లి సందీప్ ఏఈఓగా నూతనంగా బాధ్యతలు తీసుకొని మొదటిసారిగా మారడు పల్లి గ్రామానికి వచ్చిన సందర్భంగా ఏఈఓ కు మారేడుపల్లి తాజా మాజీ సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ , మాజీ ఉపసర్పంచ్ బాలసాని మల్లేష్ శనివారం శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన డి ఎఫ్ వో

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ నివాసంలో ఎమ్మెల్యేను జగిత్యాల జిల్లా అటవీ అధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రవిప్రసాద్ శనివారం కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ వో పద్మ రావు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా సహకార అధికారికి సన్మానం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా సహకార అధికారి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సి.హెచ్ మనోజ్ కుమార్ ను జిల్లా సహకార అధికారి కార్యాలయంలో జిల్లా సహకార సంఘాల ఉద్యోగులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు అయ్యోరి తిరుపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాజెంగి వేణు, ఉపాధ్యక్షులు వావిలాల పవన్ కుమార్ జనరల్ సెక్రెటరీ ఉపేందర్ రావు జగిత్యాల జిల్లా సహకార సంఘాల కార్యదర్శులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు

**సూర్య జగిత్యాల**



తమను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఆర్డీవో అదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ విచారణలు నిర్వహించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన గుగ్గిల్ల నర్సవ్వ,జగిత్యాల పట్టణానికి చెందిన గొల్లపల్లి ప్రసాద్ గౌడ్ ,ఎండపల్లి మండలం ముంజం పల్లి గ్రామానికి చెందిన బైరం భూమమ్మ,తదితర ,వివిధ గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను, కూతుర్లను, కొడళ్లను, అల్లుళ్ళను ,విచారించారు. తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ విచారణకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమా రులకు, కోడళ్లకు, కూతుర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం, నియమా వళి 2011 , సెక్షన్ 24 పై కౌన్సిలింగ్ చేశారు.జగిత్యాల రూరల్ మండ లం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ అనే వృద్ధ తల్లిని,తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ,చంపుతనని బెదిరింపులకి గురిచే స్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారము ఎఫ్.ఐ.ఆర్.నెంబర్.340/2024 ద్వారా క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే కోరుట్ల డివిజన్ లో ఒక కుమారునికి 6 మాసాల జైలు శిక్షకు అక్కడి ఆర్డీవో విధించిన విషయాన్ని వివరిస్తూ కౌన్సిలింగ్ నిర్వహిం చారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ. హెచ్చరించారు.ఈ విచారణలో ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య ,సెక్షన్ సహాయకురాలు పద్మజ, తదితరులున్నారు.

## కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పన్నాల అంజిరెడ్డి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన పన్నాల అంజిరెడ్డిని శనివారం రాష్ట్ర ప్రభుత్వం నియమిం చింది. అలాగే వైస్ చైర్మన్ గా పుల్లూరి వెంకటేష్ నియమించింది. కమిటీ సభ్యులుగా పల్లపు రాజు, దోడ బాపురెడ్డి, బొల్లె నరసయ్య, పడాల కవిత, పోతుగంటి వెంక గౌడ్, జక్కుల రాజమ్, ఏనుగు బలవంత రెడ్డి, శ్రీరాముల అమరేందర్, జగన్నాథ్ లక్ష్మణ్, మహమ్మద్ అయూబ్, అల్లాడి శ్రీనివాస్, అబ్దుల్ వాసి ద్, చైర్మన్ పిఏసియస్ ఐలాపూర్, జిల్లా మార్కెటింగ్ అధికారి జగిత్యాల, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ కోరుట్ల, మున్సిపల్ చైర్ పర్సన్ కోరుట్ల ను ప్రభుత్వంనియ మించి ఉత్తర్వులను జారీ చేసింది.

## జగత్ సృష్టి కారకులు శ్రీ కృష్ణుడు

### - విశ్వశాంతిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య,రాయికల్**



జగత్ సృష్టి కారకులు శ్రీ కృష్ణుడు అని, శ్రీకృష్ణ లీలలను విశిష్టతలు తెలిపే పండుగలు శ్రీకృష్ణ జన్మాష్టమి అని విశ్వశాంతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ అన్నారు.రాయికల్ పట్టణంలోని స్థానిక విశ్వశాంతి పాఠ శాలలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగా యి. ఈ కార్యక్రమంలో పిల్లలందరూ కృష్ణుని,గోపికా వేషధారణలో అలరిం చారు. పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ కృష్ణ జన్మాష్టమి అనేది భారతదేశంలో జరుపుకునే ముఖ్యమైన హిందూ పండుగ అని, హిందూ మాసం శ్రావణలో కృష్ణ పక్షం 8వ రోజున జరుపుకుంటారని, ఇది శ్రీకృష్ణుని జన్మదినాన్ని సూచిస్తుందని,దేశవ్యాప్తంగా హిందువులు ఆనంద ంగా జరుపుకునే పండుగ ఇది అని ఆయన అన్నారు.ఉత్తరప్రదేశ్,బీహార్, పంజాబ్,గుజరాత్ మరియు ఇతర ప్రాంతాలలో ఘనంగా ఉత్సవాలు నిర్వ హిస్తారని ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ జన్మాష్టమి భారతదేశం అంతటా హిందువులకు భక్తి,ఐక్యత,ఆధ్యాత్మిక జ్ఞానాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన శ్రీకృష్ణ లీలలు,నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు రంజిత్, మహేష్, మనీషా, స్రవంతి, ఇందుజ, మమత పాల్గొన్నారు.

## రోడ్లపై పశువులు, భారీ వాహనాలను నిలిపితే చర్యలు తప్పవు

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల మున్సిపల్ అనుబంధ గ్రామమైన ఎకీ న్ పూర్ ఆరవ వార్డులో రోడ్లపై పశువులను నిలపడము కానీ వాహనాలు నిలపడముకానీ సరికాదని మున్సిపల్ అధికారులు సంబంధిత యజమానులను శనివారం హెచ్చరించారు.మరొకసారి పశువులను రోడ్లపై కట్టేసిన భారీ వాహనాలను రోడ్లపై నిలిపిన వారిపై ప్రభుత్వ పరంగాకఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి
ఆదివారం 25 ఆగష్టు 2024



## కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు**

**సూర్య మంథని**

మంథనిలో కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. మంథని లో సీఐటీయూ మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అధ్యక్షతన నిర్వహి ంచగా, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న కార్మికుల బకాయి వేతనాలు ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికులకు ఒకటవ



తారీఖున జీతాలు ఇస్తున్నామని ప్రకటించి నప్పటికీ కూడా ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు మాసాలుగా వేతనాలు రావడం లేదని, మంథని లోనీ సివిల్ హాస్పిటల్ మరియు మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న సానిటరీ సిబ్బందికి ఏడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు మూడు మాసాలుగా వేతనాలు అందడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బావు, రవి, చిప్పకుర్తి చందు, ఎడ్లపల్లి రాజయ్య, శ్రావణ్, రాజయ్య, శంకర్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీపై తెలంగాణా మంత్రుల పొంతనలేని ప్రకటనలు

- రైతుబంధు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి తాత్సారం
- షరతులు లేకుండా రూ.2లక్షలు మాఫీ చేయాలి
- సీజనల్ వ్యాధులను అరికట్టడంలో ముఖ్యమంత్రి విఫలం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే గుజ్జుల ఫైర్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ఎన్నికలకు ముందు ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చి..తీరా గెలిచిన తర్వాత లేనిపోని షరతులతో హామీల నుండి తప్పించుకునేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ధ్వజ మెత్తారు. ఆయన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో గుజ్జుల మాట్లాడుతూ, రైతులకు రూ.2లక్షల రుణం మాఫీ చేయ కుండా కాంగ్రెస్ ప్రభుత్వం కారణాలు వెతుకుతున్నదని మండిపడ్డారు. రుణమాఫీపై కాంగ్రెస్ మంత్రులకు సరైన అవగాహన లేదని, మంత్రు లందరు విభిన్న ప్రకటనలు, పొంతనలేని సమాదానాలు చెబుతూ అటు రైతాంగాన్ని, ఇటు రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ కం టాక్స్, తెల్ల రేషనుకార్డు తదితర కారణాలు చెప్పి రైతులను అనర్హులుగా పేర్కొనడం సిగ్గుచేటన్నారు. సంబంధిత వ్యవసాయశాఖా మంత్రి దీనిపై స్పష్టతను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వం అమలుపరిచిన రైతుబంధు కొనసా గిస్తారా లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు ప్రబలు తున్నా, పట్టించుకునే నాధుడే కరువయ్యారని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యా ప్తంగా లక్షలమంది మంచాన పడ్డారని, కనీసం సర్వే చేసే విధానం లేకపోవడం పట్ల గుజ్జుల అసహనం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు కన్నం అంజయ్య, ఠాకూర్ రాంసింగ్, శిలివేరు ఓదెలు, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, జంగ చక్రధర్ రెడ్డి, ఎల్లంకి ప్రకాష్, మంథెన క్రిష్ణా, ఎండి ఫహీం, పెండ్యాల కుమార్, కాసనగొట్టు విజయ్, భూషనవేణ శ్రీనివాస్ గౌడ్, చాతరాజు రమేష్, మొండెద్దుల జగన్, మౌఠం నర్సింగం, ముస్త్యాల సంతోష్, మొలుగూరి రాజవీరు, కొమిరిశెట్టి రమేష్, మోర మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులకు ప్రతి నెల వేతనం అందిస్తాం

**- మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి**

**సూర్య మంథని రూరల్.**



మంథని మండలం కన్నాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో పనిచేస్తున్న అర్చకులకు శనివారం ఖర్చుల నిమిత్తం 9వేల రూపా యలను మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి శనివారం అందించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లుడుతు మా కుటుంబ సభ్యులు ముస్కుల నారాయణ రెడ్డి,వారి కుమారుడు శ్రావణ్ రెడ్డి సహకారముతో ప్రతి నెల 9వేల రూపాయలు ఆలయ అర్చకులకు వచ్చే విధంగా సహాయం అందిస్తామన్నారు.అనంతరం మంథని మున్సిపల్ పాలకవర్గ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించి ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి,మంథని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సీపతి బాణయ్య,కౌన్సిలర్ లు గుండా విజయలక్ష్మి పాపారావు,కుర్ర లింగయ్య,కొట్టె పద్మ రమేష్,వి.కె రవి,వేముల లక్ష్మి సమ్మయ్య భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కృష్ణుడి వేషంలో ముద్దులొలికిన చిన్నారులు

**సూర్య కమాన్‌పూర్**



డి ఏ వి పాఠశాలల్లో శనివారం ముం దస్తు శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనం గా జరిగాయి. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాఠశాలలకు వచ్చారు. పాఠశాల ఆవరణలో ఏర్పా టు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు కృష్ణాష్టమి విశిష్టతను పిల్లలకు వివరించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పాపిరెడ్డి, లక్ష్మి, షహనాబ్, సలినా పాల్గొన్నారు

## బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఉప్పు కిరణ్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



భారతీయ జనతా పార్టీ అనుబంధ యువజన విభాగం భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పెద్దపల్లికి చెందిన ఉప్పు కిరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు సేవళ్ళ మహేందర్ నియామక ఉత్తర్వులు శనివారం అందించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ, సిద్దాంతం కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని, దీనిలో భాగంగానే తనకు పదవి దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని కిరణ్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సత్తా చాటిన వెన్నంపల్లి విద్యార్థులు

**- అభినందించిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల స్థాయి క్రీడా పోటీల్లో వెన్నంపల్లి విద్యార్థులు సత్తా చాటారు. అండర్-17 విభాగంలో కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఖో- ఖోలో మొదటి స్థానం, కబడ్డీలో బాలికల అండర్-14 తొలి స్థానంలో, అండర్-17 బాలికలు 2వ స్థానంలో, అండర్-14 బాలు రు కబడ్డీలో రెండో స్థానం, అండర్-14 బాలుర ఖో-ఖోలో 2వ స్థానం సాధించారు. అలాగే అథ్లెటిక్స్‌లో అండర్-14 బాలికల 100 మీటర్ల పరుగు పందెంలో ఎ. సాజిత మొదటి స్థానం, కె. ప్రణవి 2వ స్థానం, అండర్-17 బాలికల 100 మీటర్లలో కె. రక్షిత, బాలురలో కె. చరణ్ మొదటి స్థానంలో నిలిచారు. షాట్‌పుట్ అండర్-14 బాలికలలో జి. గంగాభవానీ తొలి స్థానం, సీహెచ్. వైష్ణవి రెండో స్థానం, అండర్-17 బాలికల విభాగంలో డి. సల్మా తొలి స్థానంలో నిలిచారు. లాంగ్ జంప్‌లో అండర్-14 బాలికలు ఎ. సాజిత, అండర్-17లో కె.రక్షిత రెండో స్థానం లో నిలిచారు. ఎస్‌జీఎఫ్ మండల స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను హెచ్‌ఎం రాజేశ్వర్ దయాల్, ఏఏపీసీ సభ్యులు, పీఈటీ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలోని న్యూ బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో గోపికల వేషధారణలో విద్యార్థినులు ఉట్టి లాగుతుండగా విద్యార్థులు చిన్ని కృష్ణుల వేషధారణలో ఉట్టిని కొట్టి అలరింపచేశారు. భారతీయ సంస్కృతీ సంప్రదా యాలు భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో పాఠశాలలో శనివారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించినట్లు ప్రధానోపా ధ్యాయులు కొండ సత్యం తెలిపారు.విద్యార్థులు చిన్ని కృష్ణుడు,గోపికల వేషధారణ వేసి చేసిన అల్లరి చేష్టలు ఎంతగానో అలరించారు. అనంతరం విద్యార్థులతో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని కళ్లకు కట్టినట్లుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ సత్యం మాట్లాడుతూ.. చిన్నారులతో ఇటువంటి కార్యక్రమాలు చేయించడం ద్వారా విద్యార్థులకు బాల్యం నుండే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు పెంపొందింపవచ్చు నని అన్నారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో కోలాహలం నెలకొంది.ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో పుస్తకాలు పంపిణీ

**సూర్య-పెద్దపల్లి టౌన్**



బి యన్ రావు ఫౌండేషన్ వారు పోటీ పరీక్షలకు అవసరం అయిన స్టడీ మెటీరియల్‌ను గ్రంథాలయం లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు లైబ్రరీ లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పెద్దపల్లి బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ సరైన లక్ష్యం ఏర్పరచుకొని క్రమశిక్షణ అలవాచుకుని సిద్ధమైతే ఎలాంటి లక్ష్యమైన తేలికవుతుందని తెలిపారు .బి యన్ రావు ఫౌండేషన్ వారు పుస్తకాలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. గత సంవత్సరం నుంచి విద్యా పరంగా నాలుగు జిల్లాల్లో పోటీ పరీక్షలకు అవసరం అయిన స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకి ఇస్తున్నారు తెలిపారు . డాక్టర్ బి యన్ రావు మాట్లాడుతూ స్కిల్స్ కొరత వల్ల కారణంగా దేశంలో పదకొండు కోట్ల ఉద్యోగాలు ఖాలీగా ఉన్నాయని అన్నారు. విద్యా విధానం లో పాస్ పర్సంటేజ్ ముఖ్యం కాదు విద్యార్థులు నేర్చుచ్చుకునే పర్సంటేజ్ పెరగాలని అన్నారు. ఇదే దేశ సంపద అని చెప్పారు. ప్రతి జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పెట్టాలి. విద్య, వైద్యనికి, వ్యవసాయానికి మౌలిక వసతులకు ఎక్కువ నిధులు బడ్జెట్ కేటాయిస్తే మరియు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు స్థాపిస్తే అభివృధి తో పాటు ఉపాధి కల్పన దానంతటదే అదే జరుగుతుందని తెలిపారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించండి

-వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరగకుండా చూడండి

-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష

సూర్య-గోదావరిఖని

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష సంబంధిత ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ముందుగా రామగుండం వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ స్పెషాలిటీ వైద్య సేవలు, ప్రస్తుతం ఆసుపత్రికి ఉన్న అవసరాలు మొదలగు అంశాలను జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమ బిందూ సింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.



అనంతరం జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష మాటాడుతూ జనరల్ ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతుల కల్పన, లాజిస్టిక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆసుపత్రి వచ్చే నిరుపేదలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ లకు ప్రత్యేక విధులను కేటాయించాలని కలెక్టర్ సూచించారు. రామగుండం వైద్య కళాశాలలో ర్యాగింగ్ ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మెడికల్ కళాశాలకు అనుసంధానంగా నిర్మిస్తున్న 355 పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్యంతో పాటు వారితో వైద్యులు, సిబ్బంది సేవా భావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ రీనోవేషన్, లేబర్ రూమ్ విస్తరణ, పేషంట్ రూంల విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంకా ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

# హైడ్రాతో జంకుతున్న కేటీఆర్.. కేకే మహేందర్ రెడ్డి

సూర్య సిరిసిల్ల టౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఒక్కొక్కటి అమలు చేస్తుంటే బావబామ్మర్దులకు మింగుడు పడడం లేదని,సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని 25,36,37,38 వార్డు లలోని అశోక్ నగర్,పద్మ నగర్,అంబికా నగర్, వెంకంపేటలో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పలుచోట్ల పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం కేకే మాట్లాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీని



బొంద పెట్టి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజల మెప్పును పొందుతున్నామని తెలిపారు.సంక్షేమ ఫలాలు ఒక్కొక్కటి రాష్ట్ర ప్రజలకు చేరువ వుతుంటే బావబామ్మర్దులకు మింగుడు పడడం లేదని ప్రతినిత్యం ఏదో ఒక విధంగా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. పదేళ్లలో ప్రజలకు చేసింది ఏం లేదని వారి ఆస్తులు మాత్రం పెంచుకున్నారని ఆరోపించారు.హరీష్ రావు, కేటీఆర్లకు హైడ్రా ద్వారా వారి ఫామ్ హౌస్లు ఎక్కడ కులుతాయోనని భయం పట్టిందని అన్నారు. నిజంగానే వారికి ఫామ్ హౌస్లు లేకపోతే మంత్రి పొంగులేటి చేసిన సవాళ్లు కేటీఆర్ స్వీకరించాలని కేకే మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్య దేవరాజు,సీనియర్ నాయకులు వైద్య శివప్రసాద్, ఆడపు చంద్రకళ,మ్యాన ప్రసాద్ నేరెళ్ల శైలజ శ్రీకాంత్, కుడిక్యాల రవికుమార్, కోడం అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరించిన ఆర్డిఓ

సూర్య జగిత్యాల



జగిత్యాల పట్టణంలోని శ్రీ లోక మాత పోచమ్మ తల్లి 62వ వార్షికోత్సవం ఈ నెల 30 శుక్రవారం నుండి సెప్టెంబర్ 02 సోమవారం వరకు జరుగనున్నాయి. ఇందుకు సంబంధించి ఉత్సవ కరపత్రంను శని వారం జగిత్యాల ఆర్ డి ఓ పులి మధుసూదన్ ప్రత్యేక పూజలు జరిపి అనంతరం వార్షికోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్, నాగమల్ల మనోహర్, గాజోజి రాజగోపాల్ చారి, రాఘవ చారి , రేపల్లె హరికృష్ణ, జనగామ గంగాధర్, హరి వడ్లురి, సత్యజిత్, ఆలయ పూజారి అంగడి మఠం చరణ్ పాల్గొన్నారు. అత్యంత భక్తి శ్రద్దలతో జరిగే ఈ వేడుకల్లో భక్తులు పాల్గొని అమ్మ వారి సేవలో తరించాలని నిర్వాహకులు కోరారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

సూర్య ఎండపల్లి

మండలంలోని గుల్లకోట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కృష్ణుడు, గోపికల వేషధారణలతో హాజరైన విద్యార్థుల మధ్య కృష్ణాష్టమి వేడుకలను ఉట్టి కొట్టే కార్యక్రమం కోలాహలంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం రమాదేవి, కృష్ణా రెడ్డి, నరేష్, మాలతి, ప్రశాంత్, శిరీష, విద్యార్థిని విద్యార్థులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## 35 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 39 లక్షల కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

సూర్య మంథని



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని టౌన్, మంథని మండలంలో 35 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 39 లక్షల కల్యాణ లక్ష్మి, మొత్తం 109 చెక్కులను మంత్రి శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు ఇంటింటికి వెళ్లి అందరికీ అందజేశారు. మంథని మున్సిపల్ పరిధిలోని ఎరుకల గూడెం, పోచమ్మ వాడ, బోయిన్ పేట, ఉస్మాన్ పుర, దొంతుల వాడ, మర్రివాడ, అంబేద్కర్ నగర్, నడి వీధి, గాంధీ చౌక్, శ్రీపాద చౌక్ మరియు మంథని మండలం లోని సురయ్యపల్లి, రచ్చపల్లి, విలోచవరం, ఉప్పట్ల, పోతారం, గుంజపడుగు, చిల్లపల్లి సిరిపురం,దుబ్బ పల్లి, నాగారం, కన్నాల, పందుల పల్లి, అక్కేపల్లి, నగరంపల్లి, పుట్టపాక, గుమ్మనూరు, లక్కేపూర్, మైదుపల్లి , లక్ష్మీపురం ,ఎగ్లాస్ పూర్, శాస్త్రులపల్లి, ఖానాపూర్, బట్టుపల్లి, వెంకటా పూర్, ఆరెంద, మల్లారం, నాగేపెల్లి, స్వర్ణ పల్లి, అడవి సోమనపల్లి, గోపాల్ పూర్, చిన్న ఓదాల, బిట్టుపల్లి, ధర్మారం ( గద్దలపల్లి), గ్రామాలలో లబ్దిదారులందరికీ చెక్కులను పంపిణీ చేశారు.

## హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన

సూర్య సిరిసిల్ల టౌన్

హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ కేంద్రంలో బంగ్లాదేశ్లో హిందువులపై జరిగిన సంఘటనకు,కలకత్తాలో వైద్య విద్యార్థిపై జరిగిన సంఘటనను నిరసిస్తూ నేతన్న చౌక్ నుంచి గాంధీ చౌక్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రుణమాఫీ కాలేదని ఆందోళనలో రైతులు

సూర్య ముస్తాబాద్



రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు 2లక్షల రైతు రుణమాఫీ మూడవ విడతలో కూడా కాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మొదటి,రెండవ,మూడవ విడతలో కానీ, రైతు రుణమాఫీ ఎప్పుడు అవుతుందని,2లక్షల రూపాయల కన్నా ఎక్కువగా ఉన్న డబ్బులను చెల్లిస్తా మంటే డబ్బులను బ్యాంక్ మేనేజర్ లు తీసుకోవడం లేదని,వ్యవసాయ అధికారుల చుట్టూ తిరిగిన ఎలాంటి సమాధానము లేదని, రైతు రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ వాళ్ళకే చేస్తారా అని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సూర్య ఓదెల

మండలంలోని పిట్టలఎల్లయ్య పల్లి నుండి గుండ్లపల్లి గ్రామం వరకు 10 లక్షల రూపాయల నిధులతో చేపట్టే రోడ్డు నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్, గోపు నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సుమన్ రెడ్డి, బైరి రవి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

సూర్యరాయికల్



రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సరీ నుండి 4వ తరగతి వరకు విద్యార్థిని,విద్యార్థులు గోపికమ్మ, శ్రీకృష్ణుని వేషధారణలో ఆకట్టుకున్నారు.ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థినిలు ప్రదర్శించిన కోలాటం ఆటలు,శ్రీకృష్ణుని పాటలపై చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.యశోద వెన్నచిలికే విధానం, చిన్నికృష్ణులు ఉట్టి కొట్టే విధానం ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో వెల్లివిరిసింది.దాదాపు 300 మంది విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక వేషధారణలో పాఠశాలకు వచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్, కరస్పాండెంట్ జయ శ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లూమ్ పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీని అమలు చేయాలి

సూర్య సిరిసిల్ల టౌన్



పవర్ లూమ్ పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీని అమలు చేయాలని సిరిసిల్ల ఆసాముల సంఘం ఆధ్వర్యంలో సెస్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.సిరిసిల్ల ఆసాముల సంఘం ఆధ్వర్యంలో సహకార విద్యుత్ సరఫరా సంస్థ ప్రధాన కార్యాలయం ముందు బయటాయించి నిరసన వ్యక్తం చేశారు.పవర్లు పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీ అమలయేల మీటర్ రీడింగ్ తీయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వం దృష్టికి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన శ్రీనివాస్ అధికారులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు.అయినప్పటికీ సెస్ అధికారులు మాత్రం విద్యుత్ సబ్సిడీ వర్తింప చేయకుండా ఫుల్ రీడింగ్ చేస్తున్నారని ఆరోపించారు.కుటీర పరిశ్రమల జీవనం గడుపుతున్న ఆసాములకు పూర్తిస్థాయిలో విద్యుత్ బిల్లులు వేయడం పెనుభారంగా మారుతుందని ఆసాముల సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్ తెలిపారు.సెస్ అధికారులు మాత్రం తమకు ప్రభుత్వం నుండి విద్యుత్ సబ్సిడీకి సంబంధించిన ఎలాంటి ఉత్తర్వులు రాలేదని స్పష్టం చేశారు.

## లక్ష యాభై వేల ఎల్ఓసి అందజేత

సూర్య ముత్తారం



లక్ష యాభై వేల ఎల్ఓసి అందజేత. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం మైదబండ గ్రామానికి చెందిన బాడిదలతకు రూ. లక్ష యాభై వేల ఎల్ ఓ సి ఇప్పించారు. మంథని నియోజకవర్గం ముత్తారం మండలం మైదబండ గ్రామానికి చెందిన బాడిద లత అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు తెలియడంతో సహాయం కొరకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వెంటనే స్పందించి సీఎంఆర్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం ఒక లక్ష యాభై వేల ఎల్వోసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శనివారం వారికి హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.

# ప్రతి సలహా, సూచన రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తాం

**- నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024 ముసాయిదాపై చర్చ వేదికలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- హాజరైన రైతులు, రైతు సంఘం నాయకులు, రెవెన్యూ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024 ముసాయిదా పై చర్చ వేదికలో ప్రతి ఒక్కరూ ఇచ్చిన సలహా లు, సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024 ముసాయిదా పై చర్చవేదికను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం నిర్వహించగా, కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ హాజరయ్యారు. ఈ చర్చకు జిల్లాలోని రైతులు, రైతు సంఘం నాయకులు, రెవెన్యూ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. అందరి సలహాలు, సూచనల పై ఒక నివేదిక తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి




పంపుతామని తెలిపారు. అనంతరం సిరిసిల్ల ఆర్డీవో నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024 ముసాయిదాలోని ప్రతి అంశాన్ని అందరికీ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు నిపుణు లతో కమిటీ వేసిందని, దాదాపు 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, ఆరు నెలల్లోనే ఈ ముసాయి దాను తయారు చేసిందని తెలిపారు. భూ సమ స్యలు రాకూడదనే ఉద్దేశ్యంతో చట్టం చేయ నుందని పేర్కొన్నారు. దీనిపై ఇప్పటికే ఆన్లైన్లో సలహాలు, సూచనలు స్వీకరించిదని గుర్తు చేశారు. చట్టం అందరికీ ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఇప్పుడు నేరుగా స్వీకరించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జిల్లాలో రెవెన్యూ కోర్టు ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామానికి వీఆర్ఓ, వీఆర్ఏలను నియమించాలని, ప్రతి ఏడాది భూమికి సంబంధించి కనీస రుసుం వసూలు చేయాలని, ప్రతి సంవత్సరం పహాని తయారు చేయాలని, గ్రామంలోని ప్రభుత్వ భూముల వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉండేలా చూడాలని, అన్ని భూములను రీ సర్వే చేయాలని, ధరణిలో ఎదురైనా సమస్యలను పరి ష్కరించాలని, ప్రోహిబిటెడ్ భూముల విషయంలో నిర్ణయం తీసుకోవాలని చర్చ వేదికకు వచ్చిన వారు తెలియజేశారు. ఇక్కడ తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు రుణమాఫీ పై ఆందోళన వద్దు

**- కిసాన్ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు.**

**సూర్య, బోయినపల్లి**



బోయిన్పల్లి మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షు డు గుడి రాజశేఖర్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ రుణమాఫీపై బిఆర్ఎస్, బిజెపి పార్టీ లు చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలను రైతులు నమ్మొద్దని రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశు ద్ధితో ఉందని ఇప్పటికే రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేయడం జరిగింది కొందరికి సాంకేతికపరమైనటువంటి ఇబ్బందులు ఉన్న వారికి మినహాయించి రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రుణగ్రస్తులందరికి మాఫీ చేయడం జరిగిందని .నాలుగో విడతలో భాగంగా 2 లక్షల పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా రెండు లక్షల వరకు రుణం మాపి చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమలు కోసం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కష్టకాలంలో కూడా రుణమాఫీ అమలు చేయగలిగిందన్నారు. రైతు రుణమాఫీ ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యపు ప్రచారాలు నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దని సంబంధిత వ్యవసాయ అధికారుల దగ్గరకు వెళ్లి పత్రాలను ఇస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని కిసాన్ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు.

# ముందస్తు శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు

**- ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నిర్వహణ**

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తుగా శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.రాధా గోపికల వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. పాఠశాలల్లో చిన్ని కృష్ణులు ఉట్టి కొడుతు సందడి చేశారు.కేజీ పీజీ క్యాంపస్ ప్రైమరి పాఠశాల, ముస్త ఫానగర్ ప్రభుత్వ పాఠశాల ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం,శ్రీ విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం తదితర పాఠశాలల్లో ఆయా పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమం ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు కృష్ణాష్టమి విశిష్టతను పిల్లలకు వివరించారు. ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేతన్న విగ్రహం వద్ద కలకత్తాలో వైద్య విద్యార్థిపై జరిగిన సంఘటనను నిరసిస్తూ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సంద ర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ కలకత్తాలో మౌమిత దెబ్ నాథ్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్య విద్యార్థిని అత్యాచారం చేసి హత్య చేయడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించదని,పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు నిందితులపైన చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని, నిందితులను గుర్తించి ఉరిశిక్ష పడేలా చేయాలని రాష్ట్ర టి.ఎం.సి.ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్రం ప్రభుత్వం చొరవ చూపి వైద్య విద్యార్థి మృతికి కారణమైన వారిని శిక్షించాలని, దేశంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ చర్యలు తీసుకోవాలని కోరారు.

# గ్రామ పోచమ్మ ఆలయంలో జీర్ణోద్ధరణ పూజలు

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామ పోచమ్మ ఆలయ పునర్ని ర్మాణానికి శనివారం ఆలయంలో జీర్ణోద్ధరణ పూజలు వేద పండి తులు సాగర్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుల సంఘ నాయకులు, యువకులు,మహిళలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

# వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు లతో ఉట్టి కొట్టించడంతో పాటు విద్యార్థులకు శ్రీకృష్ణుని జీవిత చరిత్ర పై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం హెచ్ఎం బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను అన్ని రంగాలలో చైతన్యపరచడంలో భాగంగానే ముందస్తుగా వివిధ పండుగలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.

# డ్రగ్స్, గంజాయి రహిత సమాజానికి కృషి

**- జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



డ్రగ్స్,గంజాయి రహిత సమాజానికి అందరం కలిసి కృషి చేద్దామని అడిష నల్ ఎస్పీ చంద్రయ్య పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలోని మిని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమా వేశాన్ని శనివారం ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య మాట్లాడారు. జిల్లా వ్యాప్త ంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నమని వివరించారు. గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రు లపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురిం చి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతోపాటు కళాశా లలు, పాఠశాల లలో అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా చేపట్టా లని సూచించారు. డ్రగ్స్ నిర్మూల కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పనిచేయాలని తెలిపారు..ప్రతి స్కూల్ కాలేజీలలో మత్తు పదార్థాల నిర్మూలన కు కమిటీలను కొనసాగిస్తూ, విద్యార్థులు కు అన్ని రకాల మాదక ద్రావ్యల దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు , జిల్లా నుంచి గ్రామస్థా యి వరకు వాలంటీర్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేయాలని కలెక్టర సూచించారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల మండల జిల్లా స్థాయిలో విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేకతపై వ్యాసరచన,డిబేట్, పోటీలు నిర్వహిం చాలని తెలిపారు.సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి, డీఈఓ రమేష్ కుమార్, అడిషనల్ డీఎంహెచ్ఓ రాజ గోపాల్, డీఏఓ అఫ్జల్ బేగం, సిరిసిల్ల ఎఫ్ఆర్ఓ కల్పన దేవి అధికారులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**-కోనరావుపేట ఎస్ఐ శేఖర్ రెడ్డి**

**సూర్య, కోనరావుపేట**



రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగ కుండా ఉంటే కఠిన చర్యలు తప్పవని కొనరావుపేట ఎస్సై శేఖర్ రెడ్డి హెచ్చ రించారు. మండలంలోనిరౌడీ షీటర్లకు ఎస్ఐ శేఖర్ రెడ్డి శనివారం పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్నవారు నేర ప్రవృత్తి ని వీడి మంచి ప్రవర్తనతో జీవిం చాలని అన్నారు. శాంతి భద్రత లకు ,ప్రజల స్వేచ్ఛ హక్కుల కు భంగం కలిగిస్తూ,దాడులకు పాల్పడితే సహించేదిలేదన్నారు. చెడు ప్రవర్తన కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఎప్పటికి ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు. బైండోవర్ కాలంలో ఏదైనా నేరానికి పాల్పడితే జరిమానా తో పాటు జైలు శిక్ష పడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన తో మెలగాలని, చట్టానికి వ్యతిరేకంగా, సమాజానికి హాని కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.

# చిన్నారుల ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థినిలు గోపికలుగా,విద్యార్థులు శ్రీకృష్ణుని వేషధారణలో ముస్తాబు అయ్యారు. కేరింతలు ఆనందోత్సాహాల మధ్య ఉట్టి కొట్టి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్, ఉపాధ్యాయులునందిని,జగన్,దివ్య,కరుణ,చందనవిద్యార్థులు పాల్గొన్నారు.



# ఫారెస్ట్ డిజిఎం కర్ణ సేవలు గణనీయం

## -భూపాలపల్లి జిఎం హబీబ్ హుస్సేన్

**సూర్య, సెంటినరీ కాలనీ 04 :** సింగరేణి సంస్థ ఆర్జీ-3, భూపాలపల్లి డివిజన్ ఫారెస్ట్ డిజిఎం బానోత్ కర్ణ నాయక్ సేవలు గణనీయమని భూపాల పల్లి జిఎం హబీబ్ హుస్సేన్ అన్నారు. ఆర్జీ-3 మరియు భూపాలపల్లి ఏరియా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఇంఛార్జిగా ఉన్న డీజీఎం బానోత్ కర్ణ నాయక్ ఆర్జీ-1 ఏరియాకు బదిలీపై వెళ్లిన సందర్భంగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం భూపాలపల్లి ఏరియా తరపు న ఆయనకు ఘనంగా వీడ్కోలు పలకడం జరిగి ంది. ఈ వీడ్కోలు సభకు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ హబీబ్ హుస్సేన్ హాజరై అధ్యక్షత వహించారు. భూపాలపల్లి ఏరియా గిరిజన



ఉద్యోగుల ఆధ్వర్యంలో డిజిఎం బానోత్ కర్ణ ని ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అంద జేశారు. డిజిఎం బానోత్ కర్ణ నాయక్ కంపె నీకి మరియు అసోసియేషన్‌కు చేసిన సేవలను జిఎం తో పాటు పలువురు వక్తలు కొనియాడారు. చిన్న సమావేశమైన పిలిచిన వెంటనే జిఎం గిరిజనుల మీద ఎంతో ప్రేమతో హాజరైనందుకు వారికి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గోళ్ళ రమేష్, ఎస్ఈ, ఐఇడి మరియు వర్క్ షాప్ ఇంజనీర్ గోపీనాథ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ సమావేశానికి హాజరైన ఎస్టేట్స్ ఆఫీసర్ సాగర్‌కి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో భూపాలపల్లి శాఖ అధ్యక్షుడు భూక్య గణేష్, ప్రధాన కార్యదర్శి అజ్మీర శంకర్ నాయక్ లతో పాటు కోశాధికారి మోతి లాల్, ఉపాధ్యక్షుడు రూప్ సింగ్, దేవా, ఆం ర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి, హేము, వీరన్న, జాయింట్ సెక్రటరీ బలరాం, రమేష్, సుంద ర్, పెద్ద కళ్యాణ్, బాలాజీ తో పాటు అనేకమంది గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**- జడ్జి దుర్గం గణేష్**

**– మెడ్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**సూర్య - సుల్తానాబాద్**



ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో కరీంనగర్ ఫార్చ్యూన్ మెడ్ కేర్ హాస్పిటల్ చే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ను జడ్జి గణేష్ ప్రారంభి ంచారు. స్థానిక పార్చ్యూన్ మెడ్ కేర్ వైద్యులు అబ్దుల్ రహమాన్, సింధూ రాజ్, సతీష్ రెడ్డి లు న్యాయవాదులకు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు సుమారు 150 మందికి బి.పి., షుగర్, ఇసీజీ, 2డి ఏకో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆహారం విషయంలో అలవాట్లు శ్రద్ధ వహించాలని, వయసు మీరిన వారికి మితాహారం శ్రేయస్కరం అని అన్నారు. వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ గజవెల్లి గణేష్, న్యాయవాదులు అవుల లక్ష్మి రాజం, భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాదూరి ఆంజనేయులు, వోడ్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, అవునూరి సత్యనారాయణ, బోయినీ భూమయ్య, నేరెళ్ళ శంకరయ్య, సామల రాజేంద్రప్రసాద్ లతో పాటు మెడ్ కేర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు పాదయాత్ర

**-పెద్దపల్లిలో సన్మానం**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ఈనెల 24న భద్రాద్రి జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ ఆబిద్ హజ్ యాత్ర కొరకు కాలినడకతో నడుస్తూ ఈనెల 24వ తేదీన ఉదయం చిన్నకల్వల వద్దకు పెద్ద పల్లి పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పెద్దపల్లి పట్టణానికి చెందిన అన్ని మసీదుల ఇమాములు మౌ జాన్ మరియు మసీద్ కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులందరూ పెద్ద పల్లి కల్వల బిర్జ వద్దకు అందరూ చేరుకొని శనివారం హజ్ యాత్ర కొరకు కాలినడకన వస్తున్న మహమ్మద్ అబ్దుల్ ఆబిద్ కు మర్యాదపూర్వకముగా కలిసి సన్మానించారు. ఆయనకు పెద్ద పల్లి పట్టణము నుండి బసంత్ నగర్ వరకు మీరందరూ కాలినడకతో రామగుండం పట్టణానికి వెళ్లడానికి సహకరించగలరని పెద్దపల్లి పట్టణ ముస్లింలకు స్టేట్ జనరల్ సెక్రెటరీ టిపిసిసి మైనార్టీ సెల్ సయ్యద్ హబీబ ఉల్లా మస్రత్ ముస్లింలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాబీర్ భాష, సయ్యద్ మస్రత్, మౌలానా లాయఖుల్లాహ్ సహబ్,ఇస్తేఖాం ముఫ్తీ, రషీద్ ముఫ్తీ తహసీన్ హాఫిసాహెబ్,సయ్యద్ అబ్బు, ఖాజా, హకీమ్ తదితరులు పాల్గొన్నారు

## దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు యూనియన్ ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. 2023-24వ సంవత్సర లాభాలను వెంటనే ప్రకటించి 35 శాతం లాభాల వాటా కింద కార్మికులకు చెల్లించాలని,బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ నిలిపివేలాయని, సొంత ఇంటి కల డిమాండ్ నెరవేర్చాలని,పేర్క్ మీద ఇన్కమ్ టాక్స్ తిరిగి చెల్లించాలని,సింగరేణికి ప్రభుత్వం బాకి పడిన రూ.30 వేల కోట్లు వెంటనే కంపెనీకి చెల్లించాలని,సిఎంపిఎఫ్ అవకతవకలను సరి చేయాలని, మారు పేర్ల మార్పిడి, ఎన్-1 ప్లేడే సమస్య,గుర్తింపు పత్రం జారీ చేసి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు నిర్వహించి కార్మిక సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని మొదలగు సమస్యలపై అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గని మీద కార్మికుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని గని మేనేజర్ కి అందచేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, అడ్రియాల పిట్ కార్యదర్శి దేవర రవికుమార్, నాయకులు వేణుగోపాల్, సుధాకర్, పాషా, దుర్గాప్రసాద్, తిరుపతి, సురేందర్, మనోహర్, కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా జిఎం (ఆర్&డి) కార్పొరేట్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (ఆర్&డి ) కార్పొరేట్ గా పదవి బాధ్యతలు స్వీకరించి మొదటిసారి ఆర్జీ-2 ఏరియాకు వచ్చిన బి.సైదులు ని తన ఛాంబర్ నందు ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ శాలువాలతో ఘనంగా సన్మానించి పూల మొక్కను అందజేశారు. అనంతరం వారు ఏరియాకి సంబంధించిన ఉత్పత్తి ఉత్పాదకతల పైన చర్చించారు. ఈ కార్యక్రమములో డిజిఎం (పర్సనల్ %డ% అధికార ప్రతినిధి) జి.రాజేంద్ర ప్రసాద్, డీజీఎం వెంకట రామచంద్ర(ఫైనాన్స్), డిజిఎం(ఉమిటీ) ఎస్.డి.ఎం హుస్సేన్, గ్రూప్ ఇంజనీర్ చంద్ర శేఖర్, సర్వే అధికారి భూక్య దేశాయ్, ఐటీ మేనేజర్ నారాయణ మరియు ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు లేక మహిళలకు ఇబ్బందులు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ నుండి నిత్యం రోజు వందల మంది అక్కడి నుంచే ప్రయా ణం చేస్తుంటారు. బస్టాండ్ వద్ద ఇప్పటి వరకు మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. బస్టాండ్ వెనకాల గల ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జా చేసుకుని ఇల్లు నిర్మించుకున్నారనీ, గ్రామస్తులు పెయ్యల కుమార్, పింగిలి దేవేందర్ రెడ్డి, అల్గం రాజేశం, చింతిరెడ్డి బాపు రెడ్డి, అలువోజు రవీందర్, అమ్ము శ్రీనివాస్, నూనేటి కృష్ణ, పింగిలి సంజీవ రెడ్డి, గుడి రాజేశం, గుడి రవి, తోట భూమన్న, జక్కుల రాజయ్య, ఎర్ర రవీందర్, రామిండ్ల శ్రీశైలం, ఇందారపు లక్ష్మి, రేగుంట గంగయ్య, గద్దె సమ్మయ్య, మరుగుదొడ్లు నిర్మించాలని శనివారం తాహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గతంలో ప్రభుత్వం ప్రజల అవసరాల మేరకు బావిని తవ్వించిందని, ఆ బావిని కొంతమంది పూడ్చివేసి ఇది పట్టా భూమి అని, ఇప్పుడు ఇల్లు నిర్మించుకున్నారనీ దీంతో ఖాలిస్థలం లేకపోవడంతో ఇక్కడ మరుగుదొడ్లు నిర్మాణం చేయలేకపోయారనీ ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం తవ్వించిన బావి ఎక్కడ ఉందో సర్వే చేసి మహిళా ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా కాసర్ల గడ్డ బస్టాండులో మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## ప్రగతి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులు గోపికలు, కృష్ణుడు వేషధారణలో అలరించారు. అదే విధంగా చిన్నికృష్ణులు ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, ఇంచార్జ్ రాము, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పద్మనాయక కల్యాణ మండపంలో నేడు ఉదయం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల ఇస్కాన్ సెంటర్ నిర్వాహకులు ప్రాణనాథ అచ్యుతాదాస్ తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అచ్యుతాదాసు మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మదిన పురస్కరించుకొని నేడు సిరిసిల్ల పద్మనాయక ఫంక్షన్ హాల్ లో శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో సిరిసిల్ల ఇస్కాన్ సెంటర్ సహకారంతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి 9 గంటల వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో ఆడెపు శ్రీహరి,కోడం అశోక్,గాజుల రవి,సిరిసిల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ , లిటిల్ జీనియస్ హై స్కూల్, సాయి జీనియస్ హైస్కూల్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు.




### లిటిల్ ఫ్లవర్ స్కూల్లో....

స్కూల్ ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ తుమ్మనపెల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కృష్ణుని జన్మదినోత్సవాన్ని జన్మాష్టమి అంటారు. గోకులంలో పెరగడంతో గోకులష్టమి అని అంటారు అని విద్యార్థులకు కృష్ణుని బాల్యం గురుంచి వివరిస్తూ శ్రీ కృష్ణుడు జన్మించిన అష్టమి తిథికి ఒక విశిష్టత ఉంది. దేవకీకి ఎనిమిదో సంతానంగా ఎనిమిదో నెల గర్భవతిగా ఉన్నపుడు జన్మించాడని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తమ వేశాధారణలతో అందరిని అలరించారు. ఇందులో భాగంగా స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మానపెల్లి మనోజ్ కుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సాయి జీనియస్ హై స్కూల్లో....

కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి సందర్భంగా చిన్నారులు చిన్ని కృష్ణులు గోపిక వేషధారణలో అందరిని అలరించారు. కురుక్షేత్రాన్ని నడిపించిన శ్రీకృష్ణుని జన్మదిన సందర్భంగా జరుపుకునే కృష్ణాష్టమి వేడుకలు అందర్నీ ఆకట్టుకున్నాయి. దీనిలో భాగంగా పిల్లలు సాంస్కృతి కార్యక్రమాలు చిన్ని కృష్ణుని ఉట్టి కొట్టే కార్యక్రమం అందర్నీ అలరించాయి. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ చౌకి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### లిటిల్ జీనియస్ హైస్కూల్ లో....

స్థానిక లిటిల్ జీనియస్ హైస్కూల్ లో ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. పిల్లలు బాలకృష్ణుడి వేషాధా రణలతో , గోపికల వేషాధారణలతో ముస్తాబై వచ్చి కార్యక్రమంలో ఆకర్షణ గా నిలిచారు. ఆటపాటలతో అలరించారు. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ శ్రీ బండిమహదేవ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రారంభోపన్యాసంలో మహదేవ్ మాట్లాడుతూ కృష్ణుడు మానవుడిగా జన్మమెత్తి చదువుకుంటూ ఆటలాడాడు , అందరితో చక్కగా కలిసిపోతూ మంచిపనులు చేసి అందరికీ నచ్చేలా అందరూ మెచ్చేలా ఆదర్శ ప్రాయంగా నిలిచాడని పిల్లలైన మీరూ మంచి పనులు చేయాలని ఆదర్శప్రాయం గా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధాకృష్ణ , ప్రైమరీ ప్రిన్సిపాల్ కొత్త వినోద , ప్రి–ప్రైమరీ ప్రిన్సిపాల్ కటుకం సంధ్యా రాణి , పాఠశాల డైరెక్టర్లు కొత్తరాజు , బండి లావణ్య , కలకుంట్ల జ్యోతి , చీఫ్ అడ్వైసర్ కటుకం శంకర్ , పాఠ శాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రూప ప్రమీల ,గౌతమ్ , రాజేష్ , సోహేల్ , ఇబ్రహీం , మహేష్ , నర్సయ్య , వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం రాజనగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ భర్త కాంగ్రెస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి మరణించగా,వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని అంతిమ యాత్రలో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహేందర్ గౌడ్,జగదీష్, యువజన నాయకులు మహిపాల్ రెడ్డి, వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## విస్డం కిడ్స్ వరల్డ్ ప్లే స్కూల్లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య, రాయికల్**




శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని రాయికల్ పట్టణం లోని విస్డం కిడ్స్ వరల్డ్ ప్లే స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.కృష్ణుడి లీలలు,తన గొప్పతనాన్ని తలుచుకుంటూ విద్యార్థులు పలు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ .ఎం రాజు రెడ్డి మాట్లాడుతూ కృష్ణుడు మానవాళికి అందించిన గీత ఉపదేశము సరైన జీవన విధానాన్ని నేర్పుతుందని శ్రీకృష్ణుడిని జగద్గురువుగా కొలుస్తారని ఈ సందర్భంగా తల్లి తండ్రి గురువులకు చిహ్నంగా ప్రతి విద్యార్థి మూడు మొక్కలు నాటాలని సూచించారు. విద్యార్థుల శ్రీకృష్ణ, గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం పిల్లల కేరింతల మధ్య ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి,పోషకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆర్థిక పరిస్థితులపై విద్యార్థుల విశ్లేషణ

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల జగిత్యాల రెండవ సంవత్సరం విద్యార్థిని,విద్యార్థులు గ్రామీణ ఆర్థిక పరిస్థితులు విశ్లేషణపై కోర్సులో భాగంగా ప్రాంతీయ పరిశోధనా స్థానం దత్త గ్రామమైన అల్లీపూర్ గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వివిధ రకాల ప్రధాన పంటల గూర్చి, రైతుల వద్ద పంటల సాగు ఖర్చులు గూర్చి విద్యార్థులు సమాచారం సేకరించారు.అలాగే అల్లీపూర్ రైతు ఉత్పాదక సంస్థలో (ఎఫ్ ఇ ఒ) లో వయ్యారిభామ కలుపు మొక్కల వల్ల జరిగే నష్టాలు గూర్చి శాస్త్రవేత్తలు డాక్టర్ డి ఏ రజనీ దేవి, డాక్టర్ రవి మృతిక శాస్త్రవేత్త వివరించారు.పరిసర ప్రాంతాల్లో ఉన్న వయ్యారిభామ కలుపు మొక్కలను విద్యార్థులు తొలగించారు.ఈ కార్యక్రమంలో దత్తత గ్రామ ఇన్చార్జ్ డి ఏ రజనీదేవి,మృతిక శాస్త్రవేత్త డాక్టర్ రవి,అగ్రి హబ్ రూరల్ కోఆర్డినేటర్ టి రంజిత్ కుమార్,ఎఫ్ఈఓ అధ్యక్షుడు అత్తినేని శంకర్,డైరెక్టర్లు,రైతులు పాల్గొన్నారు.

## దొంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య ధర్మపురి**



మండలంలోని దొంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థుల చిన్ని కృష్ణులు, గోపికల వేషధారణ, నృత్యాలు పలువురిని ఆలరించాయి. విద్యార్థులచే వుట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భట్టూరి రాజేశం, ఉపాధ్యాయ బృందం దుబ్బాసి అనిత, బండారి సతీష్, చుంచుకాల సింధూజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీచైతన్య, బ్రిలియంట్, విజ్ఞాన్ కిడ్స్ స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణ, గొల్లభామ వేశాధారణతో అందరిని ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణుడి భక్తి పాటలకు చిన్నారుల నృత్యం చేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్స్ బిడారి సతీష్, దొరిశెట్టి మల్లేశం, సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన అధికారులు

**సూర్య ధర్మపురి**



నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అధికారులు శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదకపూర్వకంగా కలిశారు. జిల్లా అటవీ శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవి ప్రసాద్, ధర్మపురి ఎస్సైగా శనివారం బాధ్యతలు స్వీకరించిన మహేష్ లు ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## రైతుల ధర్నాను విజయవంతం చేయండి

**సూర్య మేడిపల్లి**



ఈ నెల29న మేడిపల్లి మండల కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన రైతుల ధర్నా రాస్తరోకో కార్యక్రమానికి ఉమ్మడి మేడిపల్లి, బీమారం రెండు మండలాల రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం అధ్యక్షుడు నోముల నరసింహారెడ్డి శనివారం రోజు మండలంలోని తొంబర్రావు పేట్ గ్రామంలో నిర్వహించిన రైతుల సమావేశంలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతితో పోటీపడి పంటలు పండించి దేశానికి అన్నం పెట్టే రైతులకు రుణమాఫీ విషయంలో అన్యాయం జరుగుతుందని,ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.వెంటనే రుణమాఫీ కానీ రైతుల పేర్లు ప్రభుత్వం ప్రకటించి రుణమాఫీ చేయ్యాలి అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు సురకంటి అంజిరెడ్డి,నల్ల రాజిరెడ్డి,నక్కల తిరుపతి రెడ్డి,మామిడి ధర్మారెడ్డి,నల్ల గంగారెడ్డి,మామిడి మహేందర్ రెడ్డి,నక్కల లింభద్రి,నల్ల జలంధర్, యార్ల గోపాల్ రెడ్డి,నల్ల నరేందర్ రెడ్డి,రాయంచు బీమయ్య,సురకంటి సతీష్,గడ్డం అంజిరెడ్డి,గడ్డం శంకర్,నల్ల రాజ్ కుమార్,నల్ల సత్యనారాయణ, భూమయ్య, ఆరేళ్లి రాజంలు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణ కై,రక్తహీనత ముక్త్ భారత్ కార్యక్రమం

**సూర్య ముస్తాబాద్**



వృద్దులు పిల్లలు, యువతి యువకులు,గర్భిణీ స్త్రీలు రక్త హీనతకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని, రక్తహీనత చికిత్స కోసం,ఈ వ్యాధిని నిర్మూలించేందుకు, పోతుగల్ జిల్లా పరిషత్ పాఠశాలలో రక్త హీనత ముక్తు భారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో మెడికల్ ఆఫీసర్ బి గీతాంజలి,హెల్త్ సూపర్ వైజర్ పులా, పోతుగల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాధ కిషన్ రావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.